e ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ ఆదివారం 22-03-2026 సంపుటి : 1 సంచిక :273 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## మరోమారు పెరిగిన
# బంగారం ధరలు

### పదిగ్రాముల బంగారంపై 650 పెరుగుదల
### లాభాలతో మొదలైన స్టాక్ మార్కెట్లు

మధ్య ప్రాచ్య ఉద్రిక్తతల నేపథ్యంలో గురువారం భారీగా పతనమైన బంగారం ధర శుక్రవారం స్వల్పంగా కోలుకుంది. దేశంలో మేలిమి బంగారం ధర సగటున రూ.650ల మేర పెరిగింది. 10 గ్రాముల 22 క్యారెట్ బంగారం ధర రూ.600ల మేర పెరిగింది. వెండి ధర మాత్రం తిరోగమనంలో కొనసాగుతూ మరో రూ.5 వేల మేర తగ్గింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నేడు ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,50,930కు



2లో..

# రైతులు సంఘటితమైతేనే వ్యాపారుల పెత్తనం తగ్గుతుంది

వ్యవసాయం చేసే చాలా మంది రైతులకు సరైన ఆదాయం రావట్లేదని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ఒకే పంట కాకుండా ఎక్కువ పంటలు వేయాలని సూచించారు. మార్కెట్ డిమాండ్‌పై అవగాహన పెంచుకున్నాక పంటలు వేయాలని విజ్ఞప్తి చేశారు. గుంటూరు జిల్లా కొర్నెపాడులో రైతు నేస్తం ఫౌండేషన్ పదో వార్షికోత్సవంలో కేంద్ర మంత్రి పెమ్మసాని పాల్గొన్నారు. మిద్దెతోటలు సాగుచేస్తున్న మహిళలకు అవార్డులు అందజేశారు.



# తితిదే ఆలయాలను అధునాతన ఆధ్యాత్మిక కేంద్రాలుగా తీర్చిదిద్దాలి

తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) పరిధిలోని ఆలయాలను అత్యంత అధునాతన ఆధ్యాత్మిక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తితిదే బోర్డు సభ్యులకు సూచించారు. తిరుమలలో పర్యటించిన సీఎం.. శనివారం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో బోర్డు సభ్యులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తిరుమలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదన్నారు.




భక్తులు క్యూలైన్లలోకి ప్రవేశించిన సమయం నుంచి శ్రీవారి దర్శనం పూర్తి చేసుకొని తిరుగుప్రయాణం అయ్యే వరకు వారికి అందుతున్న సౌకర్యాలను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షించాలని ఆదేశించారు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించే చర్యలను అరికట్టేందుకు అత్యాధునిక సీసీ కెమెరాలు, ఫేస్ రికగ్నిషన్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. తిరుమలలో ఇప్పటికే ఈ వ్యవస్థను ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. తిరుమలలో భవిష్యత్తులోనూ కాలుష్యానికి అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మరిన్ని ఆలయాల నిర్మాణం ద్వారా భక్తి భావాన్ని పెంపొందించేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం పేర్కొన్నారు. ముందస్తుగానే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్నారు. అన్నదానం, ప్రాణదాన టస్టు సేవలు విజయవంతంగా కొనసాగుతున్నాయని, ప్రాణదానం ట్రస్టు సేవలను విస్తరించి మెరుగైన వైద్య సేవలు అందించాలని సీఎం సూచించారు.

# శ్రీవారికి 20 లక్షల విరాళం అందచేత



2లో..

## రానున్న 24 గంటల్లో ఏపీలోని పలు జిల్లాల్లో వర్షాలు



2లో..

### అమెరికా ఎఫ్-35ని
# ఢీకొట్టామిలా..

### వీడియో రిలీజ్ చేసిన ఇరాన్



2లో..

# గోదావరిలో ఐదుగురు గల్లంతు

### ఇద్దరి మృతదేహాలు లభ్యం మిగిలిన ముగ్గురి కోసం గాలింపు



2లో..

## అకాల వర్షంతో
# అన్నదాతల కుదేలు

- దెబ్బతిన్న పలు రకాల పంటలు
- భారీగా నష్టపోయామని ఆందోళన
- రైతులను ఆదుకుంటామన్న మంత్రి అచ్చన్నాయుడు



# మెడికల్ సీట్ల భర్తీ వ్యవహారం.. సుప్రీం కోర్టుకు యాజమాన్యాలు

దిల్లీ: తెలుగు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న మెడికల్ సీట్ల భర్తీ వ్యవహారంపై వైద్య విద్య కళాశాలల యాజమాన్యాలు సుప్రీం కోర్టును ఆశ్రయించాయి. ఫిబ్రవరి 28తో కౌన్సెలింగ్ ముగిసిందని, అప్పటికి ఏపీలో 246, తెలంగాణలో 377 పీజీ సీట్లు భర్తీ కాలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లాయి. వీటిలో ఏపీలో సుమారు 45 కన్వీనర్ కోటా సీట్లు కూడా ఉన్నాయని జస్టిస్ పీఎస్ నర్సింహ, జస్టిస్ అలోక్ అరాథే ధర్మాసనం దృష్టికి యాజమాన్యాల తరఫు న్యాయవాదులు తీసుకొచ్చారు. పేజి 2లో ▶



# సంపాదకీయం

## అమెరికా వెలుగులకు క్యూబన్ చీకట్లు ఎందుకు?

'క్యూబా విషయంలో నేను ఏమనుకుంటే అది చేయగలను.. దాన్ని స్వాధీనం చేసుకునే గౌరవం నాకు లభిస్తుందని భావిస్తున్నాను' నాలుగురోజుల క్రితం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలివి. ఇరాన్ మీద మొదలుపెట్టిన అధర్మయుద్ధంలో కూరుకుపోయి ఏమిచేయాలో తోచని పరిస్థితుల్లో మరో దేశాన్ని స్వాధీనం చేసుకునే ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నట్లుగా ఈ వ్యాఖ్యలను బట్టి అర్థం అవుతోంది. ఇటీవల కాలంలో వెనెజువెలాతో మొదలైన ప్రభుత్వాధినేతల మార్పు, అనుకూల రాజ్యాల ప్రతిష్ఠాపన పరంపరలో త్వరలో క్యూబా చేరబోతోంది. అమెరికాతో విభేదించి, దాని సామ్రాజ్య కాంక్షలకు గండికొట్టి, నచ్చిన మార్గంలో స్వతంత్రంగా వ్యవహరించిన దేశాల్లో ఒకప్పుడు క్యూబాకు ప్రముఖస్థానం ఉంది. పశ్చిమాసియాలో అమెరికా ఆధిపత్యానికి ఇరాన్ ఒకరకంగా 1979లో సవాలు విసిరితే అంతకు 20 ఏళ్లకు ముందు క్యూబా అంతకుమించిన సాహసాన్ని, ధిక్కారాన్ని ప్రదర్శించింది. ఇరాన్‌లో 1979 నాటి ఇస్లామిక్ విప్లవం దాని చుట్టూ ఉన్న కొన్ని ముస్లిందేశాల పాలకులను భయపెడితే, 1959 నాటి క్యూబన్ విప్లవం లాటిన్ అమెరికా, ఆసియా, ఆఫ్రికా దేశాల్లో ఎందరికో ఉత్తేజంగా నిలిచింది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ముఖ్యంగా సొంత ఖండంలో తనకు తిరుగులేదనుకున్న అమెరికాకు క్యూబా పక్కలో బల్లెంలా మారింది.

అమెరికా కోరుకున్న రాజకీయ వ్యవస్థలను ఏర్పాటుచేయలేని, కావాలనుకునే ఆర్థిక విధానాలను అమలుచేయలేని చిన్న, మధ్యస్థాయి దేశాలకు వరుసగా ముప్పు ముంచుకొస్తోందని ట్రంప్ వ్యాఖ్యలను చూస్తే తేలికగా అర్థమవుతుంది. పరిస్థితి అంతమేరకే పరిమితమయ్యేలా ఉందని కూడా చెప్పలేం. భారత్ లాంటి పెద్దదేశమే ఎటూ నోరు విప్పలేని స్థితిలో ఉంది. రష్యా నుంచి చమురు కొనొద్దని శాసిస్తే అమలుపరచాల్సిన అగత్యం ఏర్పడింది. ఇరాన్‌పై దాడులతో ఏర్పడిన ఒడుదుడుకులను ఎదుర్కోటానికి రష్యా నుంచి నెలపాటు చమురు కొనుగోళ్లకు భారత్‌కు అనుమతిని ఇస్తున్నామని బహిరంగంగా ప్రకటించి చిన్నబుచ్చినా ఏమీచేయలేని అశక్తత ఆవరించింది. చైనా లాగా భారత్‌ని ఆర్థికంగా ఎదగనీయబోమనే అర్థంలో అమెరికా విదేశాంగశాఖ సహాయమంత్రి క్రిస్టొఫర్ లాండో ఈనెల 5న ఢిల్లీలో ప్రకటించినా గట్టిగా, సూటిగా, నిక్కచ్చిగా ఖండించలేని నిర్బలతే కన్పించింది. భారత--అమెరికా వ్యాపార సంబంధాలపై ఏర్పాటైన చర్చావేదికపైనే ఎటువంటి మొహమాటం లేకుండా లాండో ఆ ప్రకటన చేశారు. అమెరికాను మరోమారు గొప్పదేశంగా మారుస్తామనే నినాదాన్నీ విధానాన్నీ అందిపుచ్చుకున్న తర్వాత సంభాషణల్లో, ప్రకటనల్లో ఔచిత్యాలను ఆ దేశ నాయకులు పట్టించుకోవటం లేదు. వస్తుసేవల్లో నాణ్యతను మెరుగుపరచటానికీ, నవ్యతను తీసుకురావటానికీ, కొత్త సాంకేతికతను ప్రవేశపెట్టటానికీ వ్యాపారరంగంలో పోటీతత్వానికి మించిన ప్రత్యామ్నాయం లేదని ఒకప్పుడు ఇంటాబయటా వినిపించిన వాదనలు ఇప్పుడు కనీసం మాటమాత్రంగానైనా ప్రస్తావించటం లేదు. అమెరికాకు పూర్వవైభవాన్ని తేవటానికి ఏ దుశ్చర్యకైనా దిగుతామనే ధోరణే ఇప్పుడు వినిపిస్తోంది. దేశాల మధ్య తలెత్తే సమస్యల పరిష్కారానికి మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత ఏర్పాటైన నానాజాతి సమితిని హిట్లర్, ముస్సోలిని లాంటి నియంతలు పట్టించుకోలేదు. విజేత రాజ్యాలన్నీ కలిసి ఏర్పాటుచేసిన సంస్థను ఎందుకు లెక్కపెట్టాలన్న ధోరణితో దాని నిబంధనలన్నిటినీ ధిక్కరించి హిట్లర్ యూరప్‌లో ఒక్కోరాజ్యాన్ని చెరబట్టారు.

రెండో ప్రపంచయుద్ధం తర్వాత స్వయంగా అమెరికా ప్రోద్బలంతో ఏర్పాటైన ఐక్యరాజ్యసమితికీ ఇప్పుడు అదేస్థితి వచ్చింది. తేడా అల్లా ఒక్కటే. స్థాపించిన వారే ఇప్పుడు దాని అస్తిత్వాన్ని లెక్కచేయటం లేదు. ఐక్యరాజ్యసమితికి సమస్యలు తీసుకెళ్లకుండా, అందులో చర్చలు లేకుండా యుద్ధాలను ప్రకటించటమూ, రాజ్యాధినేతలను ఎత్తుకుని పోవటమూ, హతమార్చటమూ అమెరికాకు ఇప్పుడు రివాజుగా మారింది.

అమెరికాకు భూభాగం కొరత ఎప్పుడూ లేదు. విస్తీర్ణం పరంగా ప్రపంచంలో మూడోస్థానంలో ఉంది. వనరులపరంగానూ లోటులేదు. కానీ విస్తరణకాంక్షతోనే మొదటినుంచీ తన్నుకులాడుతోంది. క్యూబా విషయంలో అది మరింత నిజం. క్యూబాను స్పెయిన్ నుంచి కొనుగోలు చేయటానికి ప్రయత్నాలూ చేశారు, ఆక్రమించుకోటానికి పావులూ కదిపారు. థామస్ జఫర్సన్ అమెరికా అధ్యక్షుడిగా (1801--1809) ఉన్నప్పుడే ఈ వ్యవహారాలు నడిచాయి. స్పెయిన్ వాటిని పడనీయలేదు. లాటిన్ అమెరికాలో మిగతా దేశాలపై పెత్తనాన్ని 1820ల నాటికే వదులుకోవాల్సి వచ్చినా క్యూబాపై పట్టును వీడలేదు. ప్రపంచంలో చక్కెర ఉత్పత్తిలో ఆనాడు క్యూబా అగ్రస్థానంలో ఉండటమే అందుకు కారణం. 19వ శతాబ్దంలో సామ్రాజ్యశక్తిగా స్పెయిన్ ప్రాబల్యం క్షీణించిపోయింది. అదే సమయంలో క్యూబన్ జాతీయవాదులు బలం పుంజుకున్నారు. స్పెయిన్‌పై యుద్ధానికీ దిగారు. విస్తరణకాంక్షతో ఉన్న అమెరికాకు అది చక్కని అవకాశంగా పరిణమించింది. జాతీయవాదుల పక్షాన స్పెయిన్‌తో యుద్ధానికి దిగింది. స్పెయిన్ ఓడిపోయింది. క్యూబాకు స్వాతంత్ర్యం లభించింది. అయితే ఆ సంతోషం కొద్దికాలం కూడా నిలవలేదు. అన్నింటా తనకు లోబడి ఉండాలనే షరతులను అమెరికా విధించింది. అనుకూల వ్యాపార ఒప్పందాలను క్యూబాపై రుద్దింది. సముద్రతీరం పక్కనే ఉన్న క్యూబాకు చెందిన 'గ్వాంటానమో--బే'నీ అప్పుడే స్వాధీనం చేసుకుంది. ఇప్పటికీ అమెరికా సైనికస్థావరం అక్కడే ఉంది. పేరుకు స్వతంత్రదేశమైనా అమెరికాను ఎదిరించలేని క్యూబా నిజానికి వలస ప్రాంతంగానే ఉండిపోయింది. 1898 నుంచి

## రూ.3,24,234 కోట్లతో తెలంగాణ బడ్జెట్..

మొదటిపేజీ తరువాయి

వైద్య శాఖకు రూ.13,679 కోట్లు
కార్మిక శాఖకు రూ.998 కోట్లు
మహిళ, శిశు సంక్షేమ శాఖకు రూ.3,143 కోట్లు
పర్యాటక రంగానికి రూ.1,224 కోట్లు
ఎస్సీ సంక్షేమం.. రూ.11,784 కోట్లు
ఎస్టీ సంక్షేమం.. రూ.7,934 కోట్లు
బీసీ సంక్షేమం.. రూ.12,511 కోట్లు
మైనార్టీ సంక్షేమం.. రూ.3,769 కోట్లు
కల్యాణ లక్ష్మీ పథకం.. రూ.3,683 కోట్లు
ఉపకార వేతనాలకు రూ.4,343 కోట్లు
యంగ్ ఇండియా స్కూళ్లకు రూ.5 వేల కోట్లు
మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్.. రూ.1500 కోట్లు
ఉస్మానియా యూనివర్సిటీకి రూ.వెయ్యి కోట్లు
మెట్రో రైలు ఫేజ్-2.. రూ.600 కోట్లు
మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ పథకం.. రూ.723 కోట్లు
రాజీవ్ ఆరోగ్యశ్రీ.. రూ.1143 కోట్లు
గృహజ్యోతి పథకానికి రూ.2,080 కోట్లు
వ్యవసాయ ఉత్పత్తులకు బోనస్.. రూ.3500 కోట్లు
మహాలక్ష్మి పథకం.. రూ.4,305 కోట్లు
ఇందిరమ్మ ఇళ్లు.. రూ.5,500 కోట్లు
చేయూత పథకం.. రూ.14,861 కోట్లు
రైతు భరోసా.. రూ.18 వేల కోట్లు
ఆరు గ్యారంటీల అమలుకు.. రూ.50,713 కోట్లు

### అమెరికా ఎఫ్-35ని

## ఢీకొట్టామిలా..

మొదటిపేజీ తరువాయి

ఇరాన్‌తో యుద్ధంలో అమెరికా కీలక యుద్ధ విమానాలను కోల్పోతోంది. తాజాగా ఎఫ్-35 యుద్ధ విమానాన్ని ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థ అడ్డుకోవడంతో.. పశ్చిమాసియాలోని అమెరికా స్థావరంలో అత్యవసరంగా దిగాల్సి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై ఇరాన్ ప్రకటన విడుదల చేసింది. "మా గగనతల రక్షణ వ్యవస్థ అర్ధరాత్రి దాటిన తర్వాత యూఎస్ సైన్యానికి చెందిన ఎఫ్-35 యుద్ధ విమానాన్ని దెబ్బతీసింది. అది ఏ స్థాయిలో దెబ్బతిన్నదనే దానిపై దర్యాప్తు చేస్తున్నాం. అది పూర్తిగా ధ్వంసం కావడానికే ఎక్కువ అవకాశాలు ఉన్నాయి" అని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ వెల్లడించింది. అలాగే గాలిలో విమానాన్ని ఒక క్షిపణి ఢీకొడుతున్నట్టుగా ఉన్న వీడియోను రిలీజ్ చేసింది.

మరోవైపు ఇదే ఘటనపై యూఎస్ సెంట్రల్ కమాండ్ ప్రతినిధి కెప్టెన్ టిమ్ హాకిన్స్ స్పందించారు. ఇరాన్ యుద్ధంలో భాగమైన ఫైటర్ జెట్ ఒకటి అత్యవసరంగా ల్యాండ్ అయిందని చెప్పారు. అది సురక్షితంగా దిగిందని, ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతోందని చెప్పారు.

ఎఫ్-35ని క్షిపణుల వంటివి తాకి ఇలా ఎమర్జెన్సీ ల్యాండ్ అవడం ఇదే తొలిసారి. ఈ ఫైటర్ జెట్ విలువ వందల కోట్లలోనే ఉంటుంది. దీని కనీస విలువ రూ.82.5 మిలియన్ డాలర్లు (రూ.769 కోట్లకు పైగానే)గా ఉంది.

## గోదావరిలో ఐదుగురు గల్లంతు

మొదటిపేజీ తరువాయి

భద్రాచలం,మార్చి 20 (ఆర్‌ఎన్‌ఎ): గోదావరి నదిలో స్నానానికి వెళ్లినవారిలో ఐదుగురు యువకులు గల్లంతుకాగా.. వారిలో ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి. మిగతా ముగ్గరి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటన శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం సరిహద్దు ప్రాంతం కూనవరంలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. అమరావతిలోని ఎస్ఆర్ఎం కళాశాలలో ఇంజినీరింగ్ చదువుతున్న ఏడుగురు విద్యార్థులు కూనవరం రోడ్డులోని గోదావరి నదిలో స్నానాలు చేసేందుకు దిగారు. నది లోతు తెలియకపోవడంతో ప్రమాదవశాత్తూ వారిలో ఐదుగురు యువకులు గల్లంతవగా, మిగిలిన ఇద్దరు ఒడ్డుకు చేరుకొన్నారు. గమనించిన స్థానికులు వారికోసం బోట్లపై వెళ్లి గాలింపు చర్యలు చేపట్టగా.. చారుగుండ్ల శ్రీకర్ (భద్రాచలం), పొడిచేటి అభిరామ్ (భద్రాచలం) మృతదేహాలు లభ్యమయ్యాయి. మరో ముగ్గురు గోక తేజ (ఉయ్యూరు), నవదీప్ (ఉయ్యూరు), పాశం సతీష్ కుమార్ (మదనపల్లి) కోసం అధికారులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. గోదావరి ఘటనపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాలింపు చర్యలు వేగవంతం చేయాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. భవిష్యత్‌లో గోదావరి పరివాహక ప్రాంతంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని రెవెన్యూ, పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు.

## శ్రీవారికి 20 లక్షల విరాళం అందచేత

మొదటిపేజీ తరువాయి

తితిదే ట్రస్టులకు రూ.20 లక్షల విరాళం అందింది. తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు కుమారుడు అరణి మదన్ మోహన్ తమ జేఎంసీ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తరఫున తితిదే శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టుకు శుక్రవారం రూ.10 లక్షలను విరాళంగా అందించారు. అదేవిధంగా హైదరాబాద్‌కు చెందిన ముత్తా గౌతమ్ దంపతులు తితిదే శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షలను విరాళంగా అందించారు. ఈ మేరకు దాతలు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో తితిదే ఈవో ముద్దాడ రవిచంద్రకు విరాళం డీడీలను అందజేశారు.

## మెడికల్ సీట్ల భర్తీ వ్యవహారం.. సుప్రీం కోర్టుకు యాజమాన్యాలు

మొదటిపేజీ తరువాయి

కాలేజీల్లో చేరేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉన్నారని, కానీ, గడువు ముగియడంతో కౌన్సెలింగ్ ముగించారని కోర్టుకు వివరించారు.గడువు పెంచాలని ఫిబ్రవరి 28కి ముందే.. జాతీయ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ)కి సంబంధిత యూనివర్సిటీలు, కాలేజీలు విజ్ఞప్తి చేయగా.. ఎలాంటి సమాధానం రాలేదని కోర్టుకు న్యాయవాదులు వివరించారు. ఇదే పరిస్థితి తలెత్తితే.. కర్ణాటక, మహారాష్ట్రల్లో గడువు పెంచారని చెబుతూ.. సంబంధిత ఉత్తర్వులను కోర్టు ముందుంచారు. వైద్య విద్య కాలేజీలు దాఖలు చేసిన పిటిషన్‌పై సమాధానం చెప్పాలని ఎన్ఎంసీకి ఆదేశిస్తూ.. తదుపరి విచారణను సర్వోన్నత న్యాయస్థానం మార్చి 23(సోమవారం)కి వాయిదా వేసింది.

## రానున్న 24 గంటల్లో ఏపీలోని పలు జిల్లాల్లో వర్షాలు

మొదటిపేజీ తరువాయి



విశాఖపట్నం: పశ్చిమ బంగాళాఖాతం సమీప ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. రానున్న 24 గంటల్లో ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లోని కొన్ని జిల్లాల్లో జల్లులు పడే అవకాశముంది. 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో తేలికపాటి గాలులు వీచే అవకాశం ఉన్నట్లు విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ కేవీఎస్ శ్రీనివాస్ తెలిపారు. సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతున్నట్లు చెప్పారు. గంగా పరివాహక ప్రాంతంలోని బెంగాల్, ఛత్తీస్‌గఢ్, ఒడిశాలోనూ ఉపరితల ఆవర్తనం కొనసాగుతున్నట్లు చెప్పారు.

## రంజాన్ ఉపవాసాలు

మొదటిపేజీ తరువాయి

ఎంతో భక్తి శ్రద్ధలతో నియమ నిష్టలతో రంజాన్ పండుగను ఆచరించారు. ముస్లిం ఆచరించే చంద్రమాన క్యాలెండర్‌లో రంజాన్ లేదా రమాదన్ అనేది తొమ్మిదో నెల. ఈ రంజాన్ పండుగ ఆధ్యాత్మిక చింతన, దానధర్మాలు, క్రమశిక్షణ వంటి వాటికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ రంజాన్ నెలలోనే పవిత్ర ఖురాన్ అవతరించిందని ముస్లిం పండితులు చెబుతారు. సాధారణంగా సౌదీ అరేబియాలో నెలవంక కనపించిన తర్వాతి రోజు భారత్‌లో రంజాన్ మాసంప్రారంభం కావడం అనేది ఆనవాయితీగా వస్తోంది. ఇక రంజాన్ పండుగ మార్చి 20 తేదీన నెలవంక దర్శనం ఆధారంగా జరుపుకుంటున్నారు.

### మరోమారు పెరిగిన

## బంగారం ధరలు

మొదటిపేజీ తరువాయి

పెరిగింది. నిన్నటితో పోలిస్తే ధర రూ.650ల మేర ఎగబాకింది. ఇక 22 క్యారెట్ ఆర్నమెంటల్ బంగారం ధర కూడా రూ.600ల మేర పెరిగి రూ.1,38,350కు చేరుకుంది. నగరంలో వెండి ధర మాత్రం దాదాపుగా నిన్నటి స్థాయిలోనే కొనసాగుతోంది. కిలో వెండి ప్రస్తుతం రూ.2,64,900గా ఉంది. ఇతర ప్రధాన నగరాల వారీగా చూస్తే చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,51,630గా ఉంది. ఢిల్లీలో రూ.1,51,080గా, ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో రూ.1,50,930గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ బంగారం ధర రూ.1,38,990గా ఢిల్లీలో రూ.1,38,500 వద్ద కొనసాగుతోంది. ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో రూ.1,38,350గా ఉంది. దేశంలోని పలు నగరాల్లో వెండి ధరలు తగ్గాయి. కిలో వెండి చెన్నైలో రూ.2,64,900గా ఉంది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో కిలో వెండి రూ.2,55,000 వద్ద కొనసాగుతోంది. ఇకపోతే మధ్యప్రాచ్యంలో యుద్ధ ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ, భారత స్టాక్ మార్కెట్లు శుక్రవారం అద్భుతమైన రికవరీని సాధించాయి. ఆరంభంలో ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ, ఇన్వెస్టర్ల కొనుగోళ్ల మద్దతుతో ఒక దశలో సెన్సెక్స్ 900 పాయింట్లు, నిఫ్టీ 23,300 పాయింట్ల మార్కును దాటి దూసుకుపోయాయి. గత కొన్ని రోజులుగా పడుతున్న మార్కెట్లలో షేర్లు తక్కువ ధరకే లభిస్తుండటంతో దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఆఎఎబ), రిటైల్ ఇన్వెస్టర్లు భారీగా కొనుగోళ్లు చేపట్టారు. మరోవైపు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపుపై సానుకూల సంకేతాలు ఇవ్వడం ప్రపంచ మార్కెట్లకు బలాన్ని ఇచ్చింది. ఇది భారత మార్కెట్లలో కూడా ఉత్సాహాన్ని నింపింది. ఈ రోజు ట్రేడింగ్‌లో బ్యాంకింగ్, ఐటీ, ఆటోమొబైల్ రంగాలు అగ్రగామిగా నిలిచాయి. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ వంటి బ్లూ-చిప్ షేర్లు మార్కెట్‌ను ముందుకు నడిపిస్తున్నాయి.

## అకాల వర్షంతో అన్నదాతల కుదేలు

మొదటిపేజీ తరువాయి



అకాల వర్షాలకు పంట నష్టపోయిన ప్రతి రైతుకూ సాయం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు. అకాల వర్షాల నేపథ్యంలో ఉన్నతాధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. రాబోయే 3-4 రోజులు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వడగళ్లతో కూడిన అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతుల్ని అప్రమత్తం చేయాలని అచ్చెన్నాడు చెప్పారు. దెబ్బతిన్న పంటల వివరాలు సేకరించాలని అన్నారు. అధికారులు నష్టం వివరాలను ఎప్పటికప్పుడు సేకరించాలని సూచించారు. ఇకపోతే వరుసగా రెండో రోజూ అకాల వర్షాలు కురవడంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పంటలకు నష్టం వాటిల్లిందని అన్నదాతలు కన్నీరుమున్నీరు అవుతున్నారు.

గురువారం కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల పిడుగులతో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు, ఒకటి, రెండుచోట్ల భారీవర్షాలు కురిశాయి. గంటకు 40 నుంచి 50, అప్పుడప్పుడు 60 కి.మీ. వేగంతో గాలులు వీచాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి, జి.మాడుగులలో వడగళ్లు పడ్డాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలో గురువారం కురిసిన మోస్తరు వర్షాలకు మొక్కజొన్న, మినుము, పెసర పంటలు మళ్లీ తడిచాయి. తడిచిన కారణంగా కాయలు రాలిపోతాయని, మినుము రంగుమారిపోతుందని, గింజలు రంగు మారిపోతాయని, రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని నందిగామ, పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం మండలాల్లో మొక్కజొన్న పంట నేలవాలింది. లంక భూముల్లో కోత అనంతరం ఆరబెటట్టిన మిర్చిపంట, ఉడకబెట్టి ఆరబోసిన పసుపు తడిచిపోయాయి. నెల్లూరు జిల్లాలో బుధ,

గురువారాల్లో రాత్రిపూట కురిసిన వర్షాలకు కోతకు వచ్చిన వరి పైరు దెబ్బతినగా, మామిడి పూత, పిందెలు నేలరాలాయి. రాపూరు మండలం గోనుపల్లిలో వడగండ్ల వానకు దాదాపు 100 ఎకరాలకుపైగా వరి నేలవాలింది. రాంకూరు, గరిమెనపెంట గ్రామాల్లోని 100 ఎకరాల్లో మామిడి తోటల్లోని పూత, పిందె నేలరాలింది. నిమ్మ తోటల్లో పండ్లు రాలిపోయాయి. అనంతసాగరం మండలం పాతదేవరాయపల్లి, లింగంగుంట, మంగుపలి,?ల కామిరెడ్డిపాడు, అనంతసాగరం గ్రామాల్లో వరి దెబ్బతినగా, గుడిగుంట, గౌరవరం, గుడిగుంట గ్రామాల్లో మిరప, బొప్పాయి, పత్తి మెట్ట పైర్లు దెబ్బతిన్నాయి. కొండాపురం, జలదంకి మండలాల్లో వరి కోతలు పూర్తి చేసిన రైతులు గురువారం సాయంత్రం కురిసిన వర్షానికి ధాన్యం రాశులను కాపాడుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అనంతపురం జిల్లాలో రైతులకు రూ.1.29 కోట్ల పంటనష్టం వాటిల్లినట్టు అంచనావేశారు. శ్రీసత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లి మండలం ఎర్రోనిపల్లిలో వడగండ్ల వానకు కర్బూజ పంట ధ్వంసమైంది. తిరుపతి జిల్లాలో 1070 ఎకరాల్లో అరటి, వరి, తమలపాకు పంటలు దెబ్బతిన్నాయి. రైతులకు సుమారు రూ.10.25 కోట్ల మేరకు నష్టం వాటిల్లింది. బాపట్ల జిల్లాలో గురువారం జల్లులు కురవడంతో కల్లాల్లో ఆరబెట్టిన మిర్చిని కాపాడుకోడానికి రైతులు శ్రమించాల్సి వచ్చింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పలు గ్రామాల్లో గురువారం వడగళ్లు పడి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. పూత, పిందె దశలో ఉన్న మామిడి పంటకు నష్టం వాటిల్లింది. కాపు దశలో ఉన్న జీడిమామిడి సైతందెబ్బతిందని రైతులు చెబుతున్నారు. రానున్న 24 గంటల్లో కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల పిడుగులతో వర్షాలు పడతాయని, గంటకు 40 నుంచి 50, అప్పుడప్పుడు 60కి.మీ. వేగంతో గాలులు వీస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈనెల 23 వరకు కోస్తా, రాయలసీమలో పలుచోట్ల వర్షాలు కురుస్తాయని పేర్కొంది. రాష్ట్రంలో విస్తృతంగా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. శనివారం కోస్తాలో శ్రీకాకుళం నుంచి ప్రకాశం జిల్లా వరకు అక్కడక్కడ పిడుగులతో పాటు మోస్తరు వర్షాలు, రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడతాయని పేర్కొంది.

# ప్రజా సమస్యలను గాలికి వదిలిన కూటమి ప్రభుత్వం

**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్**

సిపిఎం పార్టీ జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొనేందుకు జిల్లాలో 20మండలాలు 6పట్టణాల్లో 650 కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టిన ప్రజా చైతన్య పాదయాత్ర భీమవరం మెంటేవారితోట చేరుకున్న సందర్భంగా పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పాదయాత్ర బృందం పాల్గొన్నారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జె.ఎన్.వి గోపాలన్ విలేకరులతో మాట్లాడారు. పాదయాత్ర శనివారం 24రోజులపాటు దిగ్విజయంగా పూర్తి చేశాం అన్నారు. 23తేదీన కలెక్టరేట్ వద్ద బహిరంగ సభతో పాదయాత్ర ముగుస్తుందని ఆరోజు నుండి ప్రజా పోరాటం ప్రారంభమౌతుందన్నారు. పాదయాత్ర చేపట్టినరోజు నుండి ప్రజాస్పందన విశేషంగా ఉందన్నారు. గ్రామాల్లో 3సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కాని మొన్న చంద్రబాబు నాయుడు అమరావతిలో కలెక్టరు మీటింగ్‌పెట్టి రాబోయే రెండోళ్ళలో మనం వీళ్లకు ఇళ్లస్తలాలు ఇద్దా స్థలాలు సేకరించండి అని చెప్పడం అంటే ఇది చాలా మోసపూరితమైనదన్నారు. 2024లో ఇస్తామని చెప్పి గెలిపించాక 2029 లో వచ్చే ఎన్నికల్లో ఈయన కొడుకుని గెలిపిస్తే అప్పుడు చూస్తారంట అంటే వీరు కి కావల్సింది అధికార వ్యామోహమే తప్ప ప్రజా సమస్యల పట్లల చిత్తశుద్దిలేదన్నారు. దళిత పేటలకు వెళ్ళిన సందర్భంలో ఇళు ,, ఇళ్లస్థలాల సమస్య ఒక బాగమైతనే చనిపోయిన వారిని ఖననం చేసేందకు గాని పూడ్చేందుకు గాని స్మశానాలు లేక నానా అవస్థలు పడుతున్నామన్నారు. ప్రభుత్వ కాలనీలైతే ప్రభుత్వ వివక్షతకు గురౌతుందన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే వారి పేరు పెట్టుకున్నారు. ప్రభుత్వాలు మారాక సంబందం లేదన్నట్లుగా వివక్షత చూపుతున్నారన్నారు. అక్కడ నీరు, రోడ్లు, డ్రెయినేజి, పాఠశాల, విద్యుత్ ,గ్యాస్ సరపరా ఏమీ ఉండడంలేదన్నారు. ప్రభుత్వ కాళనీలకు వెంటనే సర్వేచేసి వాటి సమస్యలను పరిస్కరించాలన్నారు. గెలిచినవాళ్ళు ప్రజల అవసరం తీరిపోయింది. ఓడిపోయినవారు ఇప్పట్లో ప్రజల అవసరం లేదు కాబట్టి ప్రజల్ని, ప్రజా సమస్యలను గాలికి వదిలేశారు. సిపిఎం పార్టీకి ప్రజా సమస్యలు, ప్రజల అవసరాలు ఏమిటో తెలుసుకోవడం వాటి పరిష్కార కోసం వారందర్నీ సమీకరించి పోరాటం చేయడమే లక్ష్యంతో ఈ పాదయాత్ర చేస్తున్నామన్నారు. మా పాదయాత్ర దృష్టికి ఇప్పటివరకు 4000 సమస్యలతో కూడిన విజ్ఞాపన పత్రాలు మా వద్దకు వచ్చాయన్నారు. మా పాదయాత్రలో ప్రధానంగా వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు గత ప్రభుత్వం ఆఖరి రెండు సంత్సరాల్లోగాని, కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత గాని కొత్త పెన్సన్ కు పెట్టుకొనేందుకు అవకాశం కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.వేలమంది వికలాంగులు, వృద్ధులు, కన్నీటి పర్యంతమయ్యారన్నారు. కూటిమి ప్రభుత్వం కొత్తవారికి పెట్టుకొనేందుకు తక్షణం అవకాశం కల్పించాలన్నారు. ప్రతీగ్రామంలో, ప్రతి వీధిలో మంచినీటి సమస్య పై మహిళలు తమ గళం విప్పుతున్నారని,ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో గాని ప్రభుత్వం ఇచ్చే నీరు సరిగా రావడంలేదన్నారు. వచ్చినా అవి త్రాగడానికి పనిచేయడంలేదన్నారు. పిల్టరు చేయకుండా, క్లోరినేషన్ చేయకుండా మురుగునీరు ఇస్తున్నారన్నారు. జిల్లా చుట్టూ నీరున్నా నీటి సమస్యతో మన జిల్లా ప్రజానీకం బాదపడుతున్నారన్నారు. నెలకు త్రాగు నీటికి ఒక్కో కుటుంబం నెలకు రూ.1000 నుండి1200 రూపాలయలు ఖర్చుచేసి ప్లాంట్ల వద్ద కొనుగోలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. కూలీ పనులకు వెళ్ళి బ్రతికేటోళ్ళం నీటినికూడా కొనుగోలు చేసి త్రాగాలంటే అదనపు బారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం చెప్పేది ఇళ్ళస్థలాలు సమస్య లేదు అందరికి ఇళ్ళు ఇచ్చేసాం అంటున్నారు. మా యాత్రలో ప్రజానీకం మాకు ఇళ్లు లేవు, ఇళ్ళస్థలం లేదని అప్లికేషన్లు ఇస్తున్నారన్నారు. ఇళ్ళులేక ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలు ఉంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ళస్థలాల సమస్య జిల్లాలో ప్రధానంగా ఉందన్నారు. అవసరమైనవారిందరికి ఇళ్ళు, ఇళ్ళస్థలాలు జాప్యం



చేయకుండా ఇవ్వాలని గోపాలన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇళ్లు ఉన్న వారందరికి పట్టాలు ఇవ్వాలని కోరారు. అన్నదాత సుఖీభవ సమస్య, విద్యార్థుల ఫీజుల రియంబర్స్‌మెంట్ సమస్య మా ముందుకొచ్చిందన్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ కాలేజీలకు బకాయిలు పెట్టడం వల్ల సర్టిఫికెట్లు ఇవ్వమని, ఫీజులు చెల్లిస్తే ఇస్తామని కాలేజి యాజమాన్యాలు విద్యార్థులను వారి తల్లిదండ్రులను వేదిస్తున్నాయన్నారు. ప్రభుత్వాలు వెంటనే కాలేజీలకు ఫీజు రియంబర్స్‌మెంట్స్ బకాయిలు విడుదల చేయలన్నారు. ఈ పాదయాత్రలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు, కార్యకర్తలు 30మంది, మరో 10మంది ప్రజానాట్యమండలి దళం ఉన్నారన్నారు. మగ్గురు మహిళా కామ్రేడ్స్ పాదయాత్రలో ఉన్నారన్నారు. ఎన్ని ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు ఎదురైన వాటిని అదిగమించి సభ్యులంతా ఎంతో ఉత్సాహంతో 24 రోజులుపూర్తి చేశాం అన్నారు. సిపిఎం పార్టీ అధికారం కోసమో, ఓటుబ్యాంకు రాజకీయాలకోసమో చేసే యాత్ర కాదు ఇది కేవలం ప్రజాసమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికై వీరందర్నీ సమీకరించి ప్రభుత్వంపై పోరాటం చేయడమే ప్రదాన అజెండా అని గోపాలన్ అన్నారు. ప్రజానీకమంతా 23వ తేదీన కలెక్టరేట్ వద్ద జరిగే బహిరంగ సభలో తమ అర్జీలతో కదలి రావాలని పిలుపునిచ్చారు. విద్యావంతులు, విద్యార్థులు, మేధావులు,ప్రజలంతా మద్దతు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి వాసుదేవరావు, జిల్లా కమిటీ సభ్యులు జక్కంశెట్టి సత్యనారాయణ, గొర్ల రామకృష్ణ, కె.క్రాంతిబాబు, పి.పూర్ణ, ఎ.అజయ కుమారి, నాయకులు మల్లిపూడి ఆంజనేయులు, బాతిరెడ్డి జార్జి, ఎం.వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీ సంక్షేమం పై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**- ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి.**

**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్**

నూజివీడు పట్టణంలో రంజాన్ సంధర్భంగా ఈద్గాలో శనివారం ముస్లీం సోదర, సోదరీమణులతో కలిసి ప్రత్యేక పార్ధనలు చేసి పేరు పేరునా పలకరించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపి, ప్రేమతో మంత్రి ఆలింగనం చేసుకున్నారు. అనంతరం పేద ముస్లీం సోదర, సోదరీమణులకు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి దానధర్మాలు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్దే అజెండగా, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వేగంగా ముందుకు అడుగులు వేస్తుందని అన్నారు. పేద ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ, సాయం అందించి ఆదుకోవడంలో జీవితంలో ఎంతో సంతోషం కలుగు తుందన్నారు. స్వంత నగదు వెచ్చించి నూజివీడు పట్టణంలో నూజివీడు నియోజకవర్గములోని ముస్లీం సోదరులకు రంజాన్ రెండు రోజుల ముందే రంజాన్ పర్వదిన సందర్భంగా సుమారు రూ.15 లక్షలతో 15 వందల మంది ముస్లీం సోదరులకు కానుకగా నూతన వస్త్రాలను అందించి ముస్లీం సోదరులకు ముందే రంజాన్ పండుగ సంతోషాన్ని నింపామని అన్నారు. శాంతి,





సహనం,పరమత సహనం, క్రమశిక్షణ, తనపై తనకు నియంత్రణ ఉపవాసం ఉండడం అది కేవలం ముస్లీం సోదరులకు మాత్రమే ప్రత్యేకం మని తెలియజేశారు. ఆపదలో ఆదుకోవడంలో ముస్లీం సోదరులు వారికి వారే సాటి అని అన్నారు. ఖురాన్ అవతరించిన రంజాన్ నెల ఎంతో పవిత్రమైనదని, ప్రతి ముస్లిం సోదరులు తన సంపాదనలో రెండున్నర శాతాన్ని పేదలకు పంచడం ద్వారా పేదవారు గొప్పవారు అని తారతమ్యం లేకుండా అందరూ కలిసి పండగని ఆనందంగా జరుపుకుంటారని తెలియజేశారు. వచ్చే బక్రీద్ కల్లా ఈద్గా పూర్తి చేసి ముస్లీం సోదరులకు అందిస్తామని తెలిపారు. ముస్లీం సోదరులు హజ్ యాత్రకు రూ 100 కోట్లు కేటాయించిన కూటమి ప్రభుత్వం అని పేర్కొన్నారు. త్వరలో షాధీఖానా పూర్తి చేసి అన్ని సర్వహంగులతో తీర్చిదిద్ది ముస్లీం సోదరులు కళ్ళలో ఆనందం నింపుతానని అన్నారు. తల్లికి వందనం ద్వారా ముస్లీం సోదరులకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. కడప, విజయవాడ దర్గాను ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఇటీవల రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ నియమించిన షేక్ నిజాముద్దీన్ మరియు పది మంది సభ్యులతో కూడిన కమిటీ చాలా బాగా పనిచేస్తుందని వారు చాలా తక్కువ సమయంలో ఎక్కువ అభివృద్ధి చేసి చూపించారని కొనియాడారు. కూటమి ప్రభుత్వంలో ముస్లీం సోదరులకు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ఆనాడు అబ్దుల్ కలామ్ ని రాష్ట్రపతిని చేయడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాత్ర మరువలేనిది తెలియజేసారు. యం.ఏ.షరీఫ్ శాసన మండలి చైర్మన్ చేయడం ద్వారా తెలుగుదేశం పార్టీ ముస్లీం సోదరులను అన్ని రకాలుగా రాజకీయ ప్రాముఖ్యతను ఇచ్చామని తెలిపారు. ముస్లిం సోదరులు పవిత్రస్థలం అయిన మక్కా సందర్శించడానికి కూటమి ప్రభుత్వం ఆర్ధికంగా సహాయ సహకారాలు అందిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముస్లింమైనార్టీ మత పెద్దలు, పట్టణ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, ముస్లింమైనారిటీ సోదర, సోదరీమణులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా 'స్వచ్ఛ రథం' ప్రారంభం







**పిసి పల్లి : గాయత్రి వార్తలు**

పరిసరాల పరిశుభ్రత మరియు మెరుగైన పారిశుధ్యమే లక్ష్యంగా పిసి పల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయ ప్రాంగణంలో 'స్వచ్ఛ రథం' కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. శాసనసభ్యులు మరియు ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రత్యేక ఆదేశాల మేరకు ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మండల పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య ఈ స్వచ్ఛ రథాన్ని జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు.?ఈ సందర్భంగా వేమూరి రామయ్య మాట్లాడుతూ, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిపై ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి ఉన్న అంకితభావానికి, ప్రజారోగ్యం పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతకు ఈ స్వచ్ఛ భారత్ కార్యక్రమాలే నిదర్శనమని కొనియాడారు. ఈ పథకంలో భాగంగా గ్రామాల్లోని ప్రజల వద్ద నుండి ఖాళీ బాటిళ్లు, ఇనుము వంటి వ్యర్థాలను సేకరించి, దానికి ప్రతిఫలంగా వారికి అవసరమైన ఇంటి సరుకులను అందజేయడం జరుగుతుందని ఆయన వివరించారు. గ్రామాలలోని చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించడం ద్వారా వ్యాధులు ప్రబలకుండా చూడటంలో ఈ స్వచ్ఛ రథం కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.?మండల క్లస్టర్ బాధ్యులు పులి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పార్టీ శ్రేణులు మరియు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి అలసత్వం వహించకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ఈ రథం యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో మరియు ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొని రథం పనితీరును, పారిశుధ్య ప్రణాళికను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఏపీలో రేషన్ షాపుల్లో మళ్ళీ కిరోసిన్ పంపిణీ

**- ఏపీలో వచ్చే సోమవారం నుంచి లీటరు చొప్పున కిరోసిన్ పంపిణీ.**

**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్**



ఇరాన్ సరిహద్దుల్లో ఉన్న హోర్మూజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతల ప్రభావంతో విశాఖపట్నానికి ఈ నెల 21వ తేదిన రావాల్సిన గ్యాస్ నౌక 26వ తేదిన చేరుకోనున్నట్టు కేంద్రం నుంచి సమాచారం వచ్చిందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. అప్పటి వరకు సరఫరాలో అంతరాయం లేకుండా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు చర్యలు తీసుకుంటున్నాయని చెప్పారు. ప్రస్తుతం గ్యాస్ కొరత నేపథ్యంలో కేంద్రం కేటాయించిన 2800 కిలో లీటర్ల కిరోసిన్ ను వచ్చే సోమవారం నుంచి రేషన్ ద్వారా గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో లీటరు చొప్పున పంపిణీ చేయనున్నట్టు తెలిపారు.

# ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాధాకృష్ణయ్య



**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్**

ప్రజలందరికీ మంచి జరగాలనే అత్యున్నత ఆశయంతో పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు నిర్వహించడం ఎంతో గొప్పవిషయమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. ఇదేరీతిలో ఎల్లప్పుడు హిందూ, ముస్లింలు అన్నదమ్ముల భావనతో కలిసికట్టుగా మరింత ముందుకు పయనించాలని ఆకాంక్షించారు. ఏలూరు పాత బస్టాండ్ సమీపంలోని కర్బలా మైదానంలో అంజుమన్ ఏ ముహాఫిజుల్ ఇస్లాం ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత ఆయనకు ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రజలందరికీ మంచి జరగాలనే అత్యున్నత ఆశయంతో ముస్లిం సోదరులు రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు నిర్వహించడం ఎంతో గొప్పవిషయమన్నారు. పేదవానికి సాయం చేయాలనే సిద్ధంతాన్ని రంజాన్ బోధిస్తుందని గుర్తుచేశారు. ఇదేక్రమంలో హిందూ, ముస్లింలు సోదరభావనతో కలిసికట్టుగా మరింత ధముందుకు పయనించాలని ఆయన ఆకాంక్షించారు. గత 15 ఏళ్ల నుంచి తాను ఇక్కడ జరిగే రంజాన్ వేడుకలలో పాల్గొంటున్నానని తెలిపారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో - ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులు షైన్షా,జావెద్, ఆరిఫ్,అహ్మద్, జానీ, పాషి, యాసిన్, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు...

# ఇద్దరు విద్యార్థుల మృతదేహాలు వెలికితీత



**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్**

ఏలూరు జిల్లా, కుక్కునూరు మండలం,వేలేరు గ్రామంలో ఈతకు వెళ్లిన 7గురు యువకుల్లో 5 మంది శుక్రవారం గోదావరి నది లో మునిగి, మృతి చెందిన విషయం తెలిసిందే.కాగా శుక్రవారం ముగ్గురు మృతదేహాలను వెలికి తీయగా, మిగిలిన ఇద్దరి మృతదేహాలు లభించలేదు.ఏలూరు ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు కుక్కునూరు సీఐ రమేష్ బాబు ఎస్సై రాజారెడ్డి పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.డ్రోన్ కెమెరా సహాయంతో ఇద్దరి విద్యార్థుల మృతదేహాలను పోలీసులు వెలికి తీశారు.పోలీసులతోపాటు ఎస్డీ ఆర్ ఎఫ్, ఈడీఆర్ ఎఫ్ బృందాలు కూడా గాలింపుచర్యల్లో పాల్గొన్నారు. వేసవి కాలంలో నదులు, జలాశయాల్లో ఈత కొట్టేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లవద్దని పోలీసులు సూచించారు.

# నూజివీడులో 'విజిబుల్ పోలీసింగ్'

**– ప్రజలలో భద్రతా అవగాహన కల్పించిన పోలీసులు.**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్



హెల్మెట్ ప్రాణ రక్షా కవచం.వేగం వద్దు ప్రాణం ముద్దు అని నూజివీడు టౌన్ ఇన్స్పెక్టర్ సత్య శ్రీనివాస్ వెల్లడించారు.నూజివీడు డిఎస్పీ శ్రీ కె.వి.వి.ఎన్.వి. ప్రసాద్ యొక్క ఆధ్వర్యములో టౌన్ ఇన్‌స్పెక్టర్ సత్య శ్రీనివాస్ ఎస్సై నాగేశ్వర రావు తమ సిబ్బందితో కలిసి శనివారం పట్టణ పరిధిలో విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్ ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఇన్స్పెక్టర్ సూచించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులను గుర్తించి వారి పై జరిమానాను విధించకుండా వారిచే హెల్మెట్ కొనుగోలు చేయించామని నూజివీడు టౌన్ ఇన్స్పెక్టర్ తెలిపారు.తనిఖీల్లో భాగంగా మైనర్లు వాహనాలు నడపడం పై నూజివీడు టౌన్ ఇన్స్పెక్టర్ తీవ్రంగా స్పందించారు.పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రమాదాల బారిన పడేయవద్దని, తల్లిదండ్రులకు సూచిస్తూ చట్టపరమైన చర్యల గురించి వివరించారు.ద్విచక్ర వాహనాలకు ఉన్న సైలెన్సర్లను తొలగించి, భారీ శబ్దాలతో ప్రజలను ఇబ్బంది పెట్టే వాహనాలను గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకున్నారు.ప్రయాణించే ప్రతి వాహనదారుడు తమ కోసం ఇంట్లో ఒక కుటుంబం వేచి చూస్తోందనే విషయాన్ని మర్చిపోకూడదని నూజివీడు టౌన్ ఇన్స్పెక్టర్ తెలిపారు. ఫుట్ పెట్రోలింగ్ ద్వారా పట్టణ ప్రజలలో భద్రత,నమ్మకం పెరిగిందని, నేరాల నివారణకు ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని పోలీస్ అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# కొట్టే సాయి ప్రభావం

## జనసేనకు 10,000 క్రియాశీలక సభ్యత్వాలు

శ్రీకాళహస్తి, మార్చి 21, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : మునిరత్నం



శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జనసేన పార్టీ బలపాటు దిశగా మరొక కీలక అడుగు పడింది. ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో జనసేన క్రియాశీలక సభ్యత్వాల నమోదు గణనీయంగా పెరిగి 10,000 మార్క్‌ను దాటింది. ఇది స్థానిక రాజకీయాల్లో పార్టీ ప్రభావాన్ని ప్రతిబింబించే ముఖ్యమైన పరిణామంగా భావిస్తున్నారు. గత సంవత్సరం లో నమోదైన 7,388 సభ్యత్వాలతో పోలిస్తే, ఈ ఏడాది నమోదు సంఖ్య భారీగా పెరగడం విశేషం. ప్రస్తుత వేగాన్ని ఇదేవిధంగా కొనసాగిస్తూ 15,000 సభ్యత్వాల లక్ష్యాన్ని చేరుకునే దిశగా పార్టీ కార్యకర్తలు కృషి కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు స్పందిస్తూ, ఈ విజయానికి కృషి చేసిన ప్రతి సాధక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేకంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లిన కొట్టే సాయి ప్రసాద్‌కు అభినందనలు తెలియజేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జనసేన పార్టీ స్థిరపడుతున్న సంకేతంగా ఈ సభ్యత్వాల పెరుగుదల కనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక ముందు కూడా ఇదే ఉత్సాహంతో కార్యక్రమాలు కొనసాగించాలని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# పవిత్ర రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు :గాయత్రి వార్తలు





పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని కందుకూరు పట్టణంలోని కోటకట్ట వీధిలో ఉన్న ఈద్గా వద్ద ముస్లిం సోదరులు శనివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ వేడుకలకు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈద్గా వద్దకు చేరుకున్న ఎమ్మెల్యేకు ముస్లిం సోదరులు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఆయన అందరితో కలిసి ప్రత్యేక దువాలో పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.?ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ ముస్లింల సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈద్గా చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి ఇప్పటికే 35 లక్షల రూపాయలు మంజూరు చేశామని, అతి త్వరలోనే ఈ పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. పట్టణంలోని ఖబరస్థాన్‌లలో అంత్యక్రియలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇప్పటికే శుభ్రం చేయించినట్లు తెలిపారు. అలాగే పట్టణంలో షాదీఖానా నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, ఇటీవల రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ గారిని కలిసి ఈ విషయంపై చర్చించగా ఆయన సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే వివరించారు.?ముస్లిం కుటుంబాల్లోని అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా పర్యవేక్షిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఇదే సమయంలో చనిపోయిన వారి అంత్యక్రియల కోసం ప్రత్యేక వాహనం కావాలని ముస్లిం పెద్దలు విన్నవించగా, దానికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే.. త్వరలోనే అంతిమయాత్ర వాహనాన్ని కొనుగోలు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని వాగ్దానం చేశారు. ఈ కార్యక్రమంలో ఈద్గా ఇమామ్ షేక్ ముజీబ్, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ భాషా, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, పార్లమెంట్ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు షేక్ మున్నా, వివిధ వార్డుల ప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# కడియంలో బిజెపి మండలస్థాయి శిక్షణా శిబిరం

గాయత్రి వార్తలు




కార్యకర్తలలో సేవాభావం, సంస్థాగత నైపుణ్యాలను పెంపొందించడమే "పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్" కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని కడియం మండల బిజెపి అధ్యక్షులు బొరుసు సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా, కడియం మండలం, వెలుగుబంటి రామచంద్రరావు కళ్యాణ మండపంలో శనివారం సాయంత్రం మండల స్థాయి శిక్షణా శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బొరుసు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ అనేది బిజెపి కార్యకర్తల కోసం చేపట్టిన ఒక ప్రధాన శిక్షణా కార్యక్రమం అని, అంత్యోదయ, సమగ్ర మానవతా దృక్పథం సిద్ధాంతాలను ప్రచారం చేయడం, పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడం, సేవా కార్యక్రమాలు, ప్రజలతో సత్సంబంధాలను పెంపొందించడం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులకు రాజకీయ, సామాజిక విషయాలపై అవగాహన కల్పించి, ప్రజలకు మరింత చేరువయ్యేలా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆకుల శ్రీదర్, పెనుమాక శేషగిరి, చిక్కాల శ్రీనివాస్, చిక్కాల ఈశ్వర రావు, నాగులపల్లి వీరబాబు, అడబాల రామకృష్ణ, ఒంటెద్దు స్వామి, కరుటూరి శ్రీనివాస్, గుర్రాల వెంకట్రావు, కొటికలపూడి వెంకటేశ్వరరావు, రవిశంకర్, దాసరి ముత్యం, గుత్తుల హరిప్రసాద్, తాలబత్తుల భవాని భాస్కర్, బొప్పన లోవరాజు, సుంకర రాజబాబు, దూడల సత్తిబాబు, కాకి శివ, నూకరాజు, పుల్లేపు వెంకన్న, కొత్తపల్లి శివ దుర్గాప్రసాద్, చిట్టూరి రాణి, మన్నే ఈశ్వరి, గుత్తులు నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# సిరిపురంలో ముస్లిం సోదరులు అత్యంత వైభవంగా పవిత్ర రంజాన్ పర్వదిన వేడుకలు

గాయత్రి వార్తలు





గుంటూరు జిల్లా మేడికొండూరు మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో పవిత్ర రంజాన్ పర్వదినాన్ని ఎంతో వైభవంగా ముస్లిం సోదరులు జరుపుకున్నారు. ప్రతిరోజు తెల్లవారుజాము నుండి సూర్యాస్తమయం వరకు అన్న పానీయాలు మాని, శారీరక సంబంధిత అవసరాలు త్యజించి, నెలరోజుల పాటు కఠోర దీక్షతో, అత్యంత భక్తి శ్రద్ధలతో, రంజాన్ మాసం గడిపి, నేడు రంజాన్ పండుగను ఎంతో వైభవంగా జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులు ఒకరినొకరు ఐక్యత భావముతో, ప్రేమ పూర్వకంగా ప్రజాసేవకు ప్రాధాన్యత నిస్తూ, దాతృత్వము కలిగిన హృదయాలతో, ఇమామ్ కాజి అందించిన పవిత్రమైన , అల్లా సందేశాన్ని షేక్. బాజీ ద్వారా పవిత్రమైన సందేశాన్ని గ్రహించి, ఒకరికొకరు ఆత్మీయ ప్రేమతో పవిత్రమైన నమాజ్ లో పాల్గొన్నారు. సిరిపురం గ్రామంలో ప్రతి ఒక్క ముస్లిం సోదరుడు నూతన వస్త్రాలు ధరించి, పవిత్ర నమాజులో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ అల్లాహు చూపిన మార్గాన్ని అనుసరించేలా సిరిపురం గ్రామంలోని స్థానిక దీర్ఘ వద్ద వందల సంఖ్యలో ముస్లిం సోదరులు తరలివచ్చి సామూహిక నమాజులో అత్యంత పవిత్రంగా పాల్గొన్నారు. మత గురువుల నేతృత్వంలో, దేశ శాంతి సౌభాగ్యాల కోసం ప్రత్యేక దువ చేశారు. ఒకరినొకరు అలింగనం చేసుకొని అనంతరం ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. పేదవారికి సాయం చేస్తూ భక్తిశ్రద్ధలతో రంజాన్ పర్వదినాన్ని కనుల పండుగగా జరుపుకున్నారు. గ్రామములో పలువురు గ్రామ పెద్దలు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అల్లా కృపతో ఈ రంజాన్ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని, గ్రామ ప్రజలకు ముస్లిం సోదరులు ఈ సందర్భముగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# అర్ధరాత్రి నర్సరీలో షెడ్డు దగ్నం




గాయత్రి వార్తలు

అర్ధరాత్రి ప్రమాదవశాత్తు నర్సరీలో షెడ్డు దగ్నం కాగా సుమారు 2 లక్షల రూపాయలు ఆస్తి నష్టం వాటిల్లింది. మండల కేంద్రం కడియం గ్రామం నుండి బుర్రిలంక వెళ్లే బీచ్ రోడ్ లో గల శ్రీహరి నర్సరీలో అగ్ని ప్రమాదానికి షెడ్డు దగ్నమైంది. నర్సరీ రైతు సింగులూరి ఆంజనేయులు అగ్నిప్రమాదం పై మాట్లాడుతూ రాత్రి 10 గంటల వరకు నర్సరీలోనే ఉన్నామన్నారు. తెల్లవారుజామున సుమారు 4:30గం సమయంలో నర్సరీలో మొక్కలకు నీరు పెట్టడానికి వచ్చినప్పటికె షెడ్డు దగ్నమైందని,సుమారు 2 లక్షల రూపాయల వరకు నర్సరీ కి సంబంధించిన మొక్కల కవర్ల బస్తాలు, ఎంతో విలువైన విత్తనాలు, ట్రాలీలు తో పాటు మోటారు కూడా కాలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదానికి షార్ట్ సర్క్యులేషన్ వల్లే మంటలు అంటుకొని ఉంటాయని రైతు తో పాటు పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బాధిత రైతును ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని వారు కోరుతున్నారు

# పొట్టిలంక అభివృద్ధి ప్రధాత ఆకస్మిక మృతి

గాయత్రి వార్తలు



తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం పొట్టిలంక గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి చంటిబాబు. శుక్రవారం రాత్రి గుండెపోటుతో మరణించారు. ఆయనకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనే చంటిబాబు ఆకస్మిక మృతి పట్ల కడియం మండలం నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సినీ నటులు మురళీమోహన్ ఎంపీగా ఉన్న సమయంలో ఆయనకు అత్యంత సన్నిహితునిగా చంటిబాబు మెలిగేవారు. ఆయన నిధులనుండి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. పొట్టిలంకలో రహదారులు డ్రెయిన్లు, మౌలిక వసతుల కల్పనలో ఆయన వంతు కృషి చేశారు.. నర్సరీ రంగంలో కూడా ఆయన గుర్తింపు పొందారు. చంటి బాబు మృతి పట్ల వైసీపీ జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస్, రాజమహేంద్రవరం రూరల్ మాజీ ఎమ్మెల్యే చందన రమేష్, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ మాజీ చైర్మన్ చందన నాగేశ్వర రావు,మండల పరిషత్ అధ్యక్షులు వెలుగుబంటి ప్రసాద్, టీడీపీ నాయకులు అన్నందేవుల చంటి, మార్గాన్ని సత్యనారాయణ, మండల టీడీపీ అధ్యక్షులు వెలుగుబంటి నాని, మండల వ్యవసాయ సలహా కమిటీ మాజీ అధ్యక్షులు ఈలి గోపాలం తదితరులు సంతాపం తెలిపారు.

# దాతల సహాయంతో పేదల ఆకలి తీరుస్తున్న అన్న ప్రసాద కమిటీ

గాయత్రి వార్తలు



పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలో గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణ లో జరిగే అన్న ప్రసాద కార్యక్రమానికి ఈ వారం దాతలుగా బొగ్గారపు శ్రీనివాసరావు ధర్మపత్ని రాజ్యలక్ష్మి, కూరపాటి బ్రహ్మ రాజు ధర్మపత్ని సంధ్యారాణి, లింగాల శ్రీనివాసరావు ధర్మపత్ని లక్ష్మి, ఇల్లూరి పుల్లయ్య ధర్మపత్ని ఆదిలక్ష్మి, పెద్ద కొదమ గుండ్ల వాస్తవ్యులు గుండా వెంకటేశ్వర్లు ధర్మపత్ని హనుమాయమ్మ వీరందరూ ఈరోజు అన్న ప్రసాద భోజనాల కార్యక్రమానికి సహకారం అందించారు, ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, పల్లా పద్మ, చింతల శారద, వుటుకూరి వాణి, గుండా మహేశ్వరి, కొల్లిపర వెంకటలక్ష్మి కుమారి, కోట వరలక్ష్మి, సూరే ధనలక్ష్మి తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రజలకు కార్మిక-కర్షక సోదరులకు పవిత్ర రంజాన్ మాసం ముగింపు సందర్భంగా

**–వైయస్సార్సీపి రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి. షేక్ సైదా**




గాయత్రి వార్తలు

కురిచేడు."ఈద్-ఉల్-ఫితర్" పర్వదినం రాష్ట్ర ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని కోరుకుంటున్నాను.క్రమశిక్షణ, దాతృత్వం మరియు సమానత్వానికి రంజాన్ పండుగ ప్రతీక.నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేపట్టి, ఆకలి విలువను తెలుసుకుని, పేదలకు 'జకాత్' రూపంలో సాయం చేయడం ఇస్లాం నేర్పిన గొప్ప సంస్కృతి. ఈ సంస్కృతి తోనే దాతృత్వ సేవ గుణం కలిగి ఉంటూ పేదల సాధక బాధకాలు తెలుసుకుంటూ అవసరమైన సహాయాన్ని అందించే తత్వాన్ని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని కోరుకుంటూ..... ఈ పవిత్ర రంజాన్ సాక్షిగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యంగా ఉండాలని.... సేవాదాతృత్వంతో ప్రతి ఒక్కరూ ఒకరికొకరు సహాయ ఆకారాలు అందించుకుంటూ ఉండాలని ఆ అల్లా దీవెనలు ఎల్లప్పుడూ ప్రజలకు ఉండాలని కోరుకుంటు.... కులాలకతీతంగామతాలకతీతంగా అందరూ కలిసిమెలిసి ఉండాలని గంగా- జమున- తహజీబ్ తరహాలో మన రాష్ట్రం శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఈ రంజాన్ పర్వదిన సందర్భంగా తెలిపారు.

**GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.